క్లుప్తంగా

జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



మహదేవపూర్ : మండలంలోని సురారం గ్రామానికి చెందిన రాసెల్లి ఎల్లయ్య బుధవారం మృతిచెందాడు. కాగా ఎల్లయ్య భార్య మోండక్క దివ్యాంగురాలు. దినసరి కూలితో జీవనం సాగిస్తున్న ఎల్లయ్య మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. దీంతో స్థానికులు జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతికి ఎల్లయ్య మృతి చెందిన విషయాన్ని తెలిపారు. ఆయన వెంటనే బాధిత కుటుంబానికి అండగా ఉంటూ అన్ని ఖర్చులతో దహన సంస్కారం నిర్వహించారు. బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ అధ్యక్షుడు సాంబరాతి పోషన్న, డివిజన్ ఇన్‌చార్జ్ బల్ల సంతోష్, రాజు, నాగరాజు, చందు, ఆకాశ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

మహదేవపూర్ : బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాలు మహదేవపూర్, పలిమెల కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో నిర్వహిస్తామని బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండలాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలందరూ గురువారం మండల కేంద్రంలో నిర్వహించే పార్టీ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మంథని అభ్యర్థి పుట్ట మధుకర్‌తో పాటు జయశంకర్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని పాల్గొంటారన్నారు.

ఆర్థికసాయం



భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లికి చెందిన వేశాల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా రాజుతో పాటు చదివిన చిన్ననాటి స్నేహితులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.44వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు దుంద్ర కుమార్ యాదవ్, కుసుమ రామకృష్ణ, గోపాల్, ఆకుల కుమార్, దామోదర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..



మొగుళ్లపల్లి : మండల కేంద్రానికి చెందిన బండారి కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం సర్పంచ్ మోటె ధర్మారావు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మంగళిపెల్లి శ్రీనివాస్, దేవూనూరి కుమార్, గుడిమల్ల రమేష్, శనిగరపు సారమ్మ, లింగయ్య, శనిగరపు శ్రీనివాస్, కొమురయ్య తదితరులు ఉన్నారు.
మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన తోకల వేణు తల్లి పుష్పలీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా బాధిత కుటుంబాన్ని బుధవారం ఆర్టీఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోలు నాగరాజు పరామర్శించి సానుభూతి తెలిపారు.

'బీఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దు'



ఆత్మకూరు: బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మొద్దని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళీప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల్లో గెలిపిస్తే పథకాలు అందిస్తామని నమ్మబలుకుతున్నారని, మళ్లీ చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు వింటే ప్రమాదంలో పడడం ఖాయమని అన్నారు. ఇప్పటి వరకు డబుల్‌బెడ్రూం కట్టించిన దాఖలాలు లేవన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం హోటల్‌లో దోశ వేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, రాజు, కార్యదర్శి పైడి, ఓబీసీ జిల్లా కార్యదర్శి రవి, వెంకటేశ్వర్లు, కమలాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే సీతక్క
- కాంగ్రెస్ పార్టీలో చేరికలు



మంగపేట: పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

మంగపేట : రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క తెలిపారు.ఈ మేరకు మంగపేట మండలంలోని కొత్తమల్లూరు(బెస్తగూడెం)కు చెందిన సుమారు 100 మంది యువకులు, మహిళలు సీతక్క సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాటూరి నర్సింహారావు, సీనియర్ నాయకులు బట్ట రామారావు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన వారిని సీతక్క కాంగ్రెస్ కండువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మండల, జిల్లా సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

గోవిందరావుపేట : మండలంలోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సీతక్క రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, సహకర సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మండలంలోని నేతాజీనగర్ తండా, గాంధీనగర్ గ్రామాల నుంచి 50 మంది యువకులు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీతక్క మాట్లాడుతూ.. ప్రజా సమస్యల్లో నిత్యం పోరాడుతూ, ప్రజల కష్టాల్ని తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీ పై పోరాటం చేస్తునే ఉన్నానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యాక్రమంలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు



ఏటూరునాగారం: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మీనర్సింహారావు

మంగపేట : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు అన్నారు. మండలంలోని బోరునర్సాపురంలో బీఆర్ఎస్‌లో చేరిన రజక సంఘం నాయకుడు నూతులకంటి శంకర్‌ను గులాబీ కండువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పరిపాలనలో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులై ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ యునూస్ భార్య బద్రున్నీసా ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పార్టీ నాయకులతో కలిసి లక్ష్మణ్‌రావు బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతుబంధు జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, వలీబాబా, మాజీ జెడ్పీటీసీ వైకుంఠం, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్, మండల నాయకులు అయూబ్, పద్మారావు, అన్వర్, భాస్కర్‌రావు, వెంకటేష్, కోట నర్సింహులు, బాసపుల్లయ్య, చిప్ప నర్సయ్య, దడిగల లక్ష్మణ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఏటూరునాగారం : మండలంలోని బూటారం, ఎక్కెల, మానసపల్లి గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, ఖాజాపాషా, మల్లారెడ్డి, పద్మ, నగేష్, చంద్రబాబు, నర్సింహులు, వలిబాబా, రఘు పాల్గొన్నారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి



పార్టీలో చేరిన వారితో సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్ : కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలు తప్పక అమలు చేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి భూపాలపల్లి పట్టణంలోని 5, 6, 7, 26వ వార్డులతో పాటు టీటూ క్వార్టర్స్, యాదవ కాలనీ, కృష్ణ కాలనీల్లో ప్రజా దీవెన యాత్రను చేపట్టారు. ఈసందర్భంగా ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో సత్యనారాయణరావు మాట్లాడారు. కాలనీల్లో సత్యనారాయణ రావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు దేవన్, చల్లూరి మధు, యూత్ అధ్యక్షుడు పిప్పాల రాజేందర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మండలం ఆజాంనగర్, మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల, మున్సిపల్ పరిధిలోని సెగ్గంపల్లి నుంచి వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు, ప్రతీ ఒక్కరికి అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం



మద్యం బాటిళ్లను చూపుతున్న ఎక్సైజ్ సిబ్బంది

రేగొండ : మండలంలోని తిరుమలగిరి, పొనగండ్ల గ్రామాల్లోని బెల్టు షాపులపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. పొనగండ్ల గ్రామంలో అయ్యోరి భాస్కర్, తిరుమలగిరిలో నిమ్మల విజేందర్ మద్యం విక్రయిస్తుండగా వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రేగొండ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.ఈ దాడులలో డీటీఎఫ్ సీఐ రాజసమ్మయ్య, ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నం ప్రభాకర్‌కు సన్మానం

భూపాలపల్లి రూరల్ : మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు బయలుదేరిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను భూపాలపల్లి మండలకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐయిత ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్‌ను నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చల్లూరి సమ్మయ్య, టౌన్ ప్రెసిడెంట్ దేవన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, నాయకులు పొన్నం సత్యం, శంకర్ గౌడ్, బుర్ర కొంరయ్య, చల్లూరి మధు, పిప్పల రాజేందర్, రాజిరెడ్డి, సాగర్, మండల రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలి



మేనిఫెస్టో పత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

మల్హర్ : బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మండలంలోని మల్లారం, రుద్రారం గ్రామాల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో పత్రాన్ని విడుదల చేసి, ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం, బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, రుద్రారం సర్పంచ్ ధనలక్ష్మి నారాయణ, ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్, నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మహాముత్తారం : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని సింగారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాజు, ఎర్నేని నర్సయ్య, నాయకులు నరేందర్ గౌడ్, బొబ్బిలి రాజు, పెద్ది మనోహర్, కాసర్ల రాజ్‌కుమార్, బొబ్బిలి రాంబాబు, కోట శ్రీను, తిర్రి నరేష్, అల్లం రాజబాబు, మేకల కిష్టయ్య, బొబ్బిలి రామయ్య తదితరులు ఉన్నారు.

ఇంటింటా బీజేపీ భరోసా యాత్ర



ప్రచారం చేస్తున్న బీజేపీ శ్రేణులు

భూపాలపల్లి రూరల్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బీజేపీ శ్రేణులు భూపాలపల్లి పట్టణంలోని పెద్దకుంటపల్లి, వేశాలపల్లి, భాస్కర్ గడ్డలో ఇంటింటికి బీజేపీ భరోసా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడప ప్రచారంలో తిరిగి ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలను వివరిస్తూ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరించారు. పేదవారికోసం పనిచేసే బీజేపీని గుర్తించి ఈసారి భూపాలపల్లి నియోజకవర్గంలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కీర్తిరెడ్డి కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపన్న, నాయకులు ఎరుకల గణపతి, సామల మధుసూదన్‌రెడ్డి, దొంగల రాజేందర్, మండల రఘునాథ్‌రెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల అడ్డగింత



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

మహదేవపూర్ : మండలంలోని మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ సందర్శనకు వచ్చిన బీఎస్పీ నాయకులను బుధవారం పోలీసులు అడుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు తేలి కుంగిపోవడంతో అక్కడ ఉన్న అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బ్యారేజీపై రాకపోకలు నిలిపివేశారు. దీంతో మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామీల్ల రాకేష్ ఆధ్వర్యంలో బ్యారేజీ సందర్శనకు వచ్చిన వారిని బొమ్మపూర్ మందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. బీఎస్పీ నాయకులు స్పందిస్తు మేడిగడ్డ(లక్ష్మి) బ్యారేజీ రూ.లక్ష కోట్లతో నిర్మించి ప్రజాధనాన్ని వృథా చేశారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న, మంథని నియోజకవర్గ అభ్యర్థి అట్టెం రమేష్, కార్యకర్తలు అమీన్, అహ్మద్, పురుషోత్తం, పోషం, భిక్షపతి పాల్గొన్నారు.

'మేడిగడ్డ ఘటనకు సీఎందే బాధ్యత'

కాటారం : మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి బాధ్యత వహించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ మేడిపండు చందంగా మారిందని ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్ అని లక్షలాది ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు తాగునీరు అందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అబద్ధపు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ సీఎం, మంత్రులకు కోట్లాది రూపాయల కమీషన్ తెచ్చిపెట్టిందే తప్ప రైతులకు, ప్రజలకు ఒరిగిందేమి లేదని పేర్కొన్నారు. కమీషన్లు దండుకున్న సీఎం, మంత్రులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో ఇదే అదునుగా భావించిన కాంట్రాక్ట్ సంస్థ నాసిరకం నిర్మాణం చేపట్టిందని అన్నారు. 20వ నంబర్ పిల్లర్ పగుళ్లు తేలడంతో మేడిగడ్డ బ్యారేజీ కుంగి ప్రాజెక్ట్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని రాజబాబు కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ములుగు రూరల్: నివాళులర్పిస్తున్న ప్రహ్లాద్



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్ : మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన దొడ్డ రమణారెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్ బుధవారం పరామర్శించారు. ఈ మేరకు రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాకేష్, కొత్త సురేందర్, కుటుంబరావు, గట్ల శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, రాకేష్ రెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

మండలంలోని కాశిందేవిపేట ఉప సర్పంచ్ మెడుదుల ఐలయ్య తండ్రి చిన్న మల్లయ్య, అదే గ్రామానికి చెందిన జన్నే కొమురమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను ములుగు ఎమ్మెల్యే, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ధనసరి సీతక్క బుధవారం పరామర్శించి, ఓదార్చారు. ఆమె వెంట గొల్లపల్లి రాజేందర్, వంగ రవియాదవ్, చాంద్‌పాషా, రవిచందర్, మర్రి రాజుయాదవ్, తదితరులు ఉన్నారు.

మంగపేటలో..

మంగపేట : మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా పున్నారావు, చింతా పరమాత్మ తల్లి అక్కమ్మ ఇటీవల మృతి చెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శించారు. కమలాపురంలో జరిగిన అక్కమ్మ దశదిన కార్యక్రమానికి సీతక్క హాజరై మృతురాలు చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా దుర్గామాత ఊరేగింపు



మంగపేట: తిమ్మంపేటలో దుర్గాదేవి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



మంగపేట: ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న యువకులు

మంగపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనంలో భాగంగా ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మంగపేట, కమలాపురం, తిమ్మంపేట, మల్లూరు, నర్సింహాసాగర్, రమణక్కపేట, రాజుపేట తదితర గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి యువకులు, మహిళలు చిన్నా పెద్ద తేడా లేకుండా మంగళ వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తు టపాసులు కాల్చుతూ కేరింతలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మంగళ హారతులతో ఎదురేగి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టారు. అనంతరం అమ్మవారి ప్రతిమలను మల్లూరు మధ్యతరహా ప్రాజెక్టు, రాజుపేట, పాలాయిగూడెం గ్రామాల సమీపంలోని పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఊరేగింపు కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నుంచి ప్రారంభమైన ఊరేగిపు రాత్రి వరకు కొనసాగింది.

దుర్గామాత విగ్రహ ఊరేగింపు

వెంకటాపురం(కె) : మండలంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండపాల్లో తొమ్మిది రోజుల పాటు నవరాత్రులు నిర్వహించి పూజలు చేసిన అనంతరం పదో రోజు నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం, రజక బజార్‌లో, పాత మార్కెట్ సెంటర్, పెరిక వీధిలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవ విగ్రహాలను వెంకటాపురం మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం పాత్రాపురం పంచాయతీలోని పాలెం వాగులో నిమజ్జన చేశారు.



మంగపేట: కమలాపురంలో..



మంగపేట: దుర్గాదేవికి మొక్కుతున్న భక్తురాలు



వెంకటాపురం(కె): ఊరేగింపులో బాధ్యులు

'చిడతల రామాయణం' శిక్షణ ప్రారంభం



కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో చిడతల రామాయణం పౌరాణిక నాటక ప్రదర్శన కోసం శిక్షణను పంతులు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. 30 నుంచి 40 మంది వరకు రెండు నెలల పాటు శిక్షణ పొందిన అనంతరం శ్రీరామ పట్టాభిషేకం నాటక ప్రదర్శన నిర్వహిస్తామని నిర్వహణ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వసంత, ఎంపీటీసీ మమతనాగరాజు, జెడ్పీటీసీ అరుణ, ధర్మకర్తలు సమ్మయ్య, రాంరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తమ్మ, వార్డు సభ్యురాలు కవిత, నాయకులు సత్యనారాయణ, జానీ, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్, సారయ్య, రాజబాపు, ఓగేష్ తదితరులు పాల్గొన్నారు.